
వివేకానందనగర్‌కాలనీలో తన నివాసం వద్ద భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


శంభీపూర్ గ్రామంలో గాలిపటాలు ఎగరవేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

భోగి సంబురాలు


శిల్పారామంలో చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న దృశ్యం


మాదాపూర్‌లోని శిల్పారామంలో వివిధ వేషధారణలో కళాకారులు

శేరిలింగంపల్లి/కూకట్‌పల్లి/కుత్బుల్లాపూర్ జోన్ బృందం, జనవరి 14(ఆంధ్రజ్యోతి): భోగి పండగను తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి ప్రత్యేకంగా అలంకరించారు. కాలనీల్లో తెల్లవారుజామున భోగి మంటలు వేసి సందడి చేశారు. చిన్నారులకు భోగిపండ్ల ఉత్సవాలను నిర్వహించారు. పలు కాలనీలు, బస్తీల్లో గంగిరెద్దులు, హరిదాసుల హడావిడి కనిపించింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా గలిపటాలు ఎగరవేస్తూ ఉత్సాహంగా గడిపారు.


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళా కండక్టర్లు


బాలానగర్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, గౌస్ ఫొటోతో ఉన్న పతంగితో షేక్ అరబ్‌షా


ప్రగతి నగర్ ఎన్టీఆర్ పార్కులో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కూకట్‌పల్లి జిల్లా ప్రచార ప్రముఖ్ హరీష్‌రావు

ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు : కిషోర్‌బాబు


కరపత్రాలను భోగి మంటల్లో వేస్తున్న కిషోర్‌బాబు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు రానున్నాయని టీటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేజెండ్ల కిషోర్‌బాబు అన్నారు. తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం పేరుతో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కీడు తొలగాలి-తెలుగు జాతి వెలగాలి అనే కరపత్రాలను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లో భోగి మంటల్లో వేశారు.

వైభవంగా గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణం

కూకట్‌పల్లి, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): భోగి సందర్భంగా ఆదివారం పలు ఆలయాల్లో శ్రీ గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వివేకానందనగర్‌కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, కూకట్‌పల్లిలోని పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. భోగి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


శ్రీలాపార్క్‌ప్రైడ్‌లోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ గోదాదేవి, రంగనాథ స్వామి వారి కల్యాణం నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.
- కేపీహెచ్‌బీకాలనీ (ఆంధ్రజ్యోతి)


శృంగేరీ శ్రీ శారదా శంకరమఠంలో గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణోత్సవం


కూకట్‌పల్లిలోని సీతారామచంద్ర ఆలయంలో గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణోత్సవం

మోతీనగర్ శ్రీ శృంగేరీ శంకరమఠంలో..

అల్లాపూర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధి మోతీనగర్‌లోని శృంగేరీ శ్రీ శారదా శంకరమఠంలో ఆదివారం శ్రీ గోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో శృంగేరీ శంకర మఠం ప్రతినిధి సీఎస్‌ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

● విజయ గణపతికి కేజీ వెండి విరాళం



కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లోని విజయ గణపతి ఆలయానికి కేపీహెచ్‌బీ వాకర్స్, యోగా అసోసియేషన్ ఇన్‌చార్జి పి.వేణుగోపాల్ ఆదివారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు కేజీ వెండి ఆభరణాలను విరాళంగా అందజేశారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి)

● క్యాలెండర్ ఆవిష్కరణ



ఎన్‌ఎస్‌యూఐ క్యాలెండర్‌ను మూసాపేట్ డివిజన్ పరిధిలోని పాండురంగా నగర్‌లో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, సీనియర్ నాయకుడు గోపిశెట్టి రాఘవేంద్ర, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మిస్బాతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.
- అల్లాపూర్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి)

నేడు స్వచ్ఛ భారత్

కూకట్‌పల్లి, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

చెరువులో నుంచి వ్యక్తి మృతదేహం స్వాధీనం

పేట్‌బషీరాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): చెరువు లోంచి గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పేట్‌బషీరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. గుండ్లపోచంపల్లి మున్సిపల్‌లోని నారాయణ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి(35) మృతదేహం తేలింది. గమనించిన స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని చెరువులోంచి బయటకు తీయించారు. మృతుడి ఒంటిపై ఉన్న మెరూన్ షర్టుకి ది మోడ్రన్ టైలరింగ్ హౌస్ కాగ్రా బీహెటీ, ఎంఎస్‌డీ అని ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.